క్లుప్తంగా

చీడపీడల నివారణ చర్యలు చేపట్టాలి



సిరికొండ: పంటలకు చీడపీడలు ఆశించకుండా వ్యవసాయ అధికారుల సూచనలు తీసుకొని రైతులు తగిన చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాజిద్‌హుస్సేన్ తెలిపారు. మండలంలోని పందిమడుగు శివారులోగల పంటలను పరిశీలించారు. అలాగే వ్యవసాయ విస్తరణ అధికారులు ఆన్‌లైన్‌లో నమోదు చేసిన పంటల వివరాలను తనిఖీ చేశారు. డీఏవో మాట్లాడుతూ.. పంటల సాగులో వ్యవసాయ అధికారుల సూచనలను పాటించాలని రైతులకు తెలిపారు. ఏవో వెంకటేష్, ఏఈవో రోచన తదితరులు ఉన్నారు.

సమ్మె నోటీసు అందజేత



ఖలీల్‌వాడి: నగరంలోని మున్సిపల్ కార్పొరేషన్ మేనేజర్‌కు మంగళవారం పలు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ల ఆధ్వర్యంలో కార్మికులు సమ్మె నోటీసు అందజేశారు. ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ చేపడుతున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మున్సిపల్ కార్మికులు కూడా సమ్మెలో పాల్గొంటారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఐఎఫ్‌టీయూ, సీఐటీయూ, ఏఐటీయూసీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్స్ నాయకులు రమేష్ బాబు, సుధాకర్, నర్సింగ్‌రావు, భూపతి, కిరణ్, హన్మాండ్లు మాదారి, యశ్వంత్, భూమయ్య, రమేష్ ఉన్నారు.

నేడు రాష్ట్రస్థాయి గణిత ప్రతిభా పరీక్ష

నిజామాబాద్‌అర్బన్: డిచ్‌పల్లి మండలంలోని తెలంగాణ యూనివర్సిటీలో ఈనెల 31న (బుధవారం) రాష్ట్రస్థాయి గణిత ప్రతిభా పరీక్ష నిర్వహించనున్నట్లు తెలంగాణ గణిత ఫోరం ప్రతినిధులు తెలిపారు. నగరంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గణిత శాస్త్రవేత్త రామానుజన్ జయంతిని పురస్కరించుకొని గత దశాబ్ద కాలంగా పాఠశాల, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో విద్యార్థులకు ప్రతిభా పరీక్షలను నిర్వహిస్తున్నామన్నారు. నేడు నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పరీక్షలో విజేతలకు జ్ఞాపిక, సర్టిఫికేట్స్, నగదు పురస్కారాన్ని అందిస్తామన్నారు. ఫోరం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు తాడ్వాయి శ్రీనివాస్, ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు పసుపులేటి నరేంద్ర స్వామి, జిల్లా అధ్యక్షుడు కాంతారావు, ప్రధాన కార్యదర్శి కృష్ణ, గౌరవాధ్యక్షుడు చంద్రశేఖర్,కిషోర్,పరమేశ్వర్, అశోక్ ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్‌నాగారం: నగర పరిధిలోని మెప్మా ఆధ్వర్యంలో కొనసాగుతున్న పట్టణ నిరాశ్రయుల కేంద్రం, పట్టణ మహిళ నిరాశ్రయుల కేంద్రాలను నిర్వహించుటకు ఆసక్తి గల స్వచ్ఛంద సంస్థలు, మహిళా సమాఖ్యలు, నెహ్రూ యువ కేంద్రాలు, ఇతర సంబంధిత అనుభవం గల సంస్థల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ మంద మకరందు ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 5లోపు మున్సిపల్ కార్యాలయంలోని మెప్మా విభాగంలో దరఖాస్తులు అందజేయాలని తెలిపారు.

కుష్టు వ్యాధిపై అవగాహన

నిజామాబాద్‌నాగారం: నగరంలోని గౌతమ్‌నగర్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో కాలనీవాసులకు మంగళవారం కుష్టు వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ సుసేన మాట్లాడుతూ.. ఈ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తిస్తే మల్టీ డ్రగ్ థెరపీ చికిత్సద్వారా నయం చేయవచ్చనన్నారు. చేతులు, కాళ్లలో తి మ్మిర్లు, బలహీనత, స్పర్శ కోల్పోవుట మొదలగు లక్షణాలు ఉంటే దగ్గరలోని ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చి చికిత్స పొందాలన్నారు. సిబ్బంది మేరీ హేమలత, సత్యనారాయణ, పద్మావతి, జ్యోతి, సౌజన్య, స్వర్ణలత, లక్ష్మి, రాధ, రాజవ్వ, మురళి, శ్యాంసుందర్ పాల్గొన్నారు.

సమ్మెను జయప్రదం చేయండి

నిజామాబాద్‌అర్బన్: మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వచ్చే నెల 16న చేపట్టనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు. ఈమేరకు మంగళవారం డీఈవో కార్యాలయంలో వారు సమ్మె నోటీసు అందించారు. సంఘ అధ్యక్షుడు చక్రపాణి, కార్యదర్శి సాయమ్మ ఉన్నారు.

గణపతి ఆలయంలో అన్నదానం



నిజామాబాద్ సిటీ: నగర శివారులోని బోర్గాం శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో మంగళవారం అన్నప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నట్లు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు అరుణ్ కుమార్ శర్మ తెలిపారు.





డిచ్‌పల్లిలోని ఏడో బెటాలియన్‌లో గాంధీ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న అధికారులు.. మౌనం పాటిస్తున్న సిబ్బంది

అమరవీరులకు ఘన నివాళి

డిచ్‌పల్లి/నిజామాబాద్ రూరల్/ఖలీల్‌వాడి/సిరికొండ: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో మంగళవారం గాంధీ వర్ధంతి, జాతీయ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వాతంత్య్రం కోసం పోరాడి ప్రాణాలను త్యాగం చేసిన అమరవీరులకు ఆయా మండలాల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు నివాళ్లు అర్పించారు. డిచ్‌పల్లిలోని ఏడో బెటాలియన్‌లో గాంధీజీ చిత్రపటానికి కమాండెంట్ రాంప్రకాష్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశ స్వాతంత్య్ర పోరాటంలో ఎందరో వీరులు తమ ప్రాణాలను త్యాగం చేశారని, వారి త్యాగనిరతి చిరస్మరణీయమన్నారు. వారి సేవలను స్మరించుకునేందుకు ప్రతి ఏటా జనవరి 30న జాతీయ అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకుంటామని పేర్కొన్నారు. అలాగే నిజామాబాద్ రూరల్ మండలంలోని సారంగాపూర్ బీఈడీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సిబ్బంది జాతీయ అమరవీరులకు నివాళులు అర్పించారు. నగరంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో అదనపు డిప్యూటి కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎస్. జయ్‌రామ్, సిబ్బంది అమరవీరుల కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు. జిల్లా కాంగ్రెస్ భవన్‌లో గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలు వేసి, నివాళ్లు అర్పించారు. అనంతరం నెహ్రూపార్క్ వద్ద గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ట్రైనీ ఐపీఎస్ చైతన్య రెడ్డి, అసిస్టెంట్ కమాండెంట్ ఆంజనేయరెడ్డి, ఏవో హంసరాణి, మెడికల్ ఆఫీసర్ అనుపమ, సరళ, కాంగ్రెస్ నాయకులు వైశాక్షి సంతోష్, కేశ మహేష్, రఘు, స్వామి గౌడ్, రాంభూపాల్, విపుల్ గౌడ్, లవంగ ప్రమోద్, నరేంధర్ సింగ్, నర్సింగ్, సాబీర్, రేవ, ఉష పాల్గొన్నారు.



నగరంలో నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు



పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో..



సారంగాపూర్ బీఈడీ కళాశాలలో..



సిరికొండలో..

నూతన కార్యవర్గం ఎన్నిక..

పద్మశాలీ సంఘం..



డిచ్‌పల్లి: మండలంలోని డిచ్‌పల్లి ఖిల్లా గ్రామ పద్మశాలీ సంఘం నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా బల్ల నాగేష్, ఉపాధ్యక్షుడిగా మద్ద గంగాదాస్, ప్రధాన కార్యదర్శిగా కస్తూరి మారుతి, కోశాధికారిగా దోర్నాల అనిల్‌కుమార్, సహాయ కార్యదర్శిగా చెలిమెల శ్యాంసుందర్ ఎన్నికయ్యారు. సలహాదారులుగా మద్ద నర్సయ్య, నల్ల పండరినాథ్, ప్రవీణ్, డాక్టర్ శ్రీనివాస్, మద్ద జైపాల్, బల్ల రాజన్న, మిట్టపల్లి నర్సయ్య ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులకు సంఘం సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.

డైట్ కాలేజీ పీడీఎస్‌యూ కమిటీ..

నిజామాబాద్‌అర్బన్: జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాలలో పీడీఎస్‌యూ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు నగర అధ్యక్షుడు అషూర్ ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షుడిగా తరుణ్, ప్రధాన కార్యదర్శిగా అరవింద్, ఉపాధ్యక్షులుగా రోషన్, సంజన, సహాయక కార్యదర్శులుగా విషిత, మహేష్, సభ్యులుగా జర్రీన్‌బేగం, స్పందన, సానియా, పర్వీన్, విషిత, వైష్ణవి, ఖతీజ, తరుణ్, భోజన్న, సుకుమార్ ఎన్నికైనట్లు తెలిపారు.

పేరెంట్స్ కమిటీ..



సిరికొండ: మండల కేంద్రంలోని ప్రతిభ హైస్కూల్‌లో మంగళవారం విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో నూతన పేరెంట్స్ కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా వొడ్డెం భాస్కర్(గడ్కోల్), ఉపాధ్యక్షుడిగా హర్షప్, ప్రధాన కార్యదర్శిగా అనూష తదితరులు ఎన్నికయ్యారు. పాఠశాల చైర్మన్ సుంకం శ్రీనివాస్, కరస్పాండెంట్ హరీష్, హెడ్ మాస్టర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేయాలి



తెయూ(డిచ్‌పల్లి): కేంద్ర ప్రభుత్వం వెంటనే నూతన జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) -2020 ను రద్దు చేయాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 3న ఢిల్లీ జంతర్ మంతర్‌లో చేపట్టనున్న మహాధర్నా కార్యక్రమానికి విద్యార్థి నాయకులు, విద్యార్థులు, మేధావులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈమేరకు తెలంగాణ యూనివర్సిటీలో మంగళవారం తెయూ పీడీఎస్‌యూ కమిటీ ఆధ్వర్యంలో 'చలో ఢిల్లీ బ్రోచర్స్'ను విడుదల చేశారు. సంఘం జిల్లా ప్రధాన జన్నారపు రాజేశ్వర్, సభ్యులు జయంతి, రవీందర్, అక్షయ్, ఆకాష్, మోహిత్, వంశీ, రామకృష్ణ, ప్రవీణ, వివేకవర్ధిని, నవ్య, రేణుక, అనూష, రాకేశ్, రాము పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో..



నిజామాబాద్‌అర్బన్: కేంద్ర ప్రభుత్వం వెంటనే నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు చెన్నైలో త్వరలో జరుగనున్న సమావేశానికి మంగళవారం నగర నాయకులు తరలివెళ్లారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ అనిల్ మాట్లాడుతూ.. నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా దక్షిణాది గలాన్ని కేంద్ర ప్రభుత్వానికి వినిపించడం కోసం 16 విద్యార్థి సంఘాలు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. నాయకులు నాగరాజు, మహేష్, దీపిక, వేణు, జవహర్, సందీప్, బాపు రావు, సురేష్, పూజా, అభిషేక్ పాల్గొన్నారు.

సంక్షిప్తం

చికెన్ సెంటర్ సీజ్

నిజామాబాద్‌నాగారం: నగరంలోని వినాయక్‌నగర్‌లో మంగళవారం మహాత్మ గాంధీ వర్ధంతి రోజున ఓ చికెన్‌సెంటర్ తెరచి ఉంచారు. సమాచారం అందుకున్న మున్సిపల్ ఇన్‌చార్జి ఎంహెచ్‌వో సాజీద్‌అలీ, ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ చంద్రప్రకాష్ తనిఖీ చేసి, దుకాణాన్ని సీజ్ చేశారు.

అబ్దుల్ కలాం అవార్డు ప్రదానం

నిజామాబాద్ సిటీ: నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండల కేంద్రంలో అమ్మనాన్నా ఫౌండేషన్(ఫుడ్ బ్యాంక్ భైంసా) చైర్మన్ ఎం ఆంజనేయులు మంగళవారం బ్రహ్మశ్రీ జోషి మధుసూదన్ శర్మకు ఏపీజే అబ్దుల్ కలాం రాష్ట్రస్థాయి అవార్డు ప్రదానం చేశారు. ఎంపీడీవో రాధా, సభ్యులు సుకుమార్, అశోక్ ఉన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ



నిజామాబాద్‌నాగారం: నగరంలోని ఆదర్శనగర్‌కు చెందిన అల్వాల పవన్ కుమార్ ఓ ప్రమాదంలో గాయపడి, చికిత్సపొందుతున్నాడు. దీంతో నిరుపేదైన ఆయన కుటుంబానికి మంగళవారం ప్రజాసేవ సైన్యం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులను అందించారు. సంస్థ అధ్యక్షులు చిన్న విఠల్, వినోద్ కుమార్, మహేష్ పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ సభ్యత్వ నమోదు

జక్రాన్‌పల్లి: మండలంలోని అర్గుల్ గ్రామంలో మంగళవారం పీడీఎస్‌యూ సభ్యత్వ నమోదు కార్యక్రమంనిర్వహించారు. పీడీఎస్‌యూ మండల అధ్యక్షుడు అనిల్‌కుమార్, నాయకులు మమత, శిరీషా, అఖిల్,విద్యార్థులు పాల్గొన్నారు.

తైక్వాండో క్రీడాకారుడికి సన్మానం

నిజామాబాద్‌నాగారం: జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైన జిల్లా క్రీడాకారుడు గోపికృష్ణను మంగళవారం బస్వాగార్డెన్‌లో జేసీఐ ఇందూర్ ప్రెసిడెంట్, తైక్వాండో జిల్లా కార్యదర్శి మనోజ్ కుమార్ సన్మానించారు. సంఘ ప్రతినిధులు నయన్, సందీప్‌రెడ్డి, విజయ్, ప్రవీణ్ కుమార్, మహేష్ ఉన్నారు.

కార్మిక సంక్షేమ సంఘ నాయకుడికి..



సుభాష్‌నగర్: సరస్వతీనగర్‌లోని శబ్ద తరంగిణి కార్యాలయంలో మంగళవారం అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా వారు సర్దార్ వల్లభభాయి పటేల్ చిత్రపటం వద్ద నివాళ్లు అర్పించారు. అనంతరం కార్మిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాపెల్లి శ్రీనివాస్‌ను సంస్థ అధ్యక్షుడు సేర్ల దయానంద్ సన్మానించారు. సుధాకర్, భాస్కర్, ముత్యాల సతీష్, సేర్ల శ్రీకాంత్ ఉన్నారు.

సీఎంను కలిసిన బార్ కౌన్సిల్ మెంబర్



నిజామాబాద్ సిటీ: హైదరాబాద్‌లో మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డితో రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ రాజేందర్ రెడ్డి సీఎంను మర్యాదపూర్వకంగా కలిశారు.

పైప్‌లైన్ లీకేజీ.. వృథాగా తాగునీరు

నిజామాబాద్ సిటీ: నగరంలోని 4వ డివిజన్ పాంగ్రా బ్యాంక్‌కాలనీ(ఉప్పల మల్లయ్య పెట్రోల్ బంక్ వెనుకాల)లో మంచినీటి పైపులైన్ లీకేజీ కావడంతో వారంరోజులుగా మంచినీరు వృథాగా రోడ్డుపై పారుతోంది. దీంతో స్థానికులు మున్సిపల్ అధికారుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అసలే కాలనీవాసులకు సరిపడనంత నీరు సరఫరా కాలేని పరిస్థితి ఉండగా, పైపులు పగిలి నీరు వృథాగా పోతుండటంతో కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేసి, లీకేజీలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.



రోడ్డుపై పారుతున్న మంచినీరు

గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం





గుడితండాలో జీపీ భవనాన్ని ప్రారంభిస్తున్న రూరల్ ఎమ్మెల్యే.. గౌరారంలో మాట్లాడుతున్న భూపతిరెడ్డి

- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి
- గ్రామాల్లో అభివృద్ధి పనుల ప్రారంభం

ధర్పల్లి/ఇందల్వాయి: గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. ధర్పల్లి మండలంలోని గుడితండా, దమన్నపేట్ గ్రామంలో మంగళవారం ఆయన పర్యటించారు. గుడితండాలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించి, మహాత్మ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం దమన్నపేట్ గ్రామంలో ఉన్నత పాఠశాల నూతన భవనాల నిర్మాణానికి భూమిపూజ చేశారు. గ్రామంలో గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి అధికారం ఇచ్చిన ప్రజలందరికీ తప్పకుండా న్యాయం చేస్తామన్నారు. అధికారం లేకపోయేసరికి బీఆర్ఎస్ నాయకులకు మతి తప్పిందని విమర్శించారు. బీజేపీ మత రాజకీయాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని అన్నారు. అలాగే ఇందల్వాయి మండలంలోని గౌరారం గ్రామంలో పర్యటించి, హనుమాన్ ఆలయంలో పూజలు చేశారు. నాయకులు ఆర్మూర్ బాలరాజ్, ముప్పగంగారెడ్డి, శేఖర్‌గౌడ్, ఇమ్మడి గోపి, భగవాన్‌రెడ్డి, మోతిరాం, మనోహర్ రెడ్డి, నవీన్‌గౌడ్, సంతోష్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, కర్నం మోహన్, సుధాకర్ పాల్గొన్నారు.

ధర్పల్లి: తమ సమస్యల పరిష్కరించాలని మండల కేంద్రానికి చెందిన జీపీ కార్మికులు రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు.

ఎమ్మెల్యేను కలిసిన ప్రజలు

జక్రాన్‌పల్లి: ఎమ్మెల్యే భూపతిరెడ్డిని మాదాపూర్ యువకులు కలిసి సన్మానించారు. గ్రామంలోని శివాలయం వద్ద బోరుబావి, ప్రహరీ నిర్మాణం చేపట్టాలని కోరారు.

నిజామాబాద్ రూరల్: కంఠేశ్వర్ బైపాస్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, నగరంలోని వివిధ డివిజన్ల ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి, సన్మానించారు. ఈసందర్భంగా వారు సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు..

గృహజ్యోతి పథకం అమలెప్పుడు?





సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ నల్లసారిక.. సర్పంచులను సన్మానిస్తున్న ఎంపీపీ, ఎంపీటీసీలు

- విద్యుత్‌శాఖ అధికారులను నిలదీసిన ప్రజాప్రతినిధులు
- ధర్పల్లిలో మండల సర్వసభ్య సమావేశం

ధర్పల్లి: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గృహజ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్ ఎప్పుడు అమలు చేస్తారని విద్యుత్ శాఖ అధికారులను ప్రజాప్రతినిధులు నిలదీశారు. మండల కేంద్రంలో మంగళవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ సారిక హనుమంత్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా పలు అంశాలపై సభ్యులు, సర్పంచులు అడిగిన ప్రశ్నలకు అధికారులు వివరణ ఇచ్చారు. కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయాలని సభా దృష్టికి పలువురు సభ్యులు తీసుకొచ్చారు. దుబ్బాకలో లైన్‌మన్ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నారని వెంటనే చర్యలు తీసుకోవాలని ఎంపీటీసీ పెండా గంగాధర్ అధికారులను కోరారు. అనంతరం సర్పంచ్‌ల పదవీకాలం ముగియనుండడంతో వారిని సన్మానించారు. ఎంపీపీ మాట్లాడుతూ.. సర్పంచుల సేవలు మరువలేవని కొనియాడారు. సమావేశానికి గైర్హాజరైన అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఎంపీడీవో లక్ష్మణ్, తహసీల్దార్ మాలతి, ఏపీవో రాజేష్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



నిజామాబాద్ సిటీ: నగరంలో మంగళవారం ఉమ్మడి జిల్లా నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల దూప, దీపా నైవేద్యం అర్చక సంఘం క్యాలండర్‌ను దేవాదాయ, ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ సుప్రియ, ఇన్‌స్పెక్టర్ కమల ఆవిష్కరించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు రాచప్పాస్వామి, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌శర్మ, కోశాధికారి రాజేంధరప్పా, శంకరప్పా, శివప్పా, అరవింద్ స్వామి, దత్తాత్రేయ, పరమేశ్వర్ ఉన్నారు.

విద్యార్థులకు 'ప్రేరణ' సదస్సు

ధర్పల్లి: మండల కేంద్రంలో మంగళవారం జేసీఐ, ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రేరణ సదస్సు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నిజామాబాద్ స్ఫూర్తి సంస్థ అధ్యక్షుడు, ఇంపాక్ట్ క్లబ్ డైరెక్టర్ వజ్జా మహేందర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామ్ కమల్, లాభిశెట్టి మహేష్ ప్రసంగించారు. విద్యార్థుల లక్ష్యసాధనకు కావాల్సిన నైపుణ్యాలను తెలియజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే భూపతిరెడ్డి హాజరై, మాట్లాడారు. ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్, విద్యార్థులున్నారు.

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	24	50	గాజరుగడ్డ	45	60
బెండకాయ	60	80	పచ్చిమిర్చి	40	70
బీరకాయ	50	80	దోసకాయ	20	40
దొండకాయ	45	60	ఆలుగడ్డ	15	30
జిల్లిసుకాయ	30	60	గోబిగడ్డ	20	40
కాకరకాయ	60	80	గోబిపువ్వు	20	40
వంకాయ	25	50	బీట్‌రూట్	25	50
పాలకూర	10	20	కరివేపాకు	60	80
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	30	50
పుదీనా	40	60	చిక్కుడుకాయ	30	60
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

బంగారం ధరలు (10గ్రాములు)


24 క్యారెట్స్	64,250	వెండి (కిలో)	76,000
22 క్యారెట్స్	59,246		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	180
	(కిలోకు)	లైవ్	160
స్కిన్‌లెస్	220	మటన్	800

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	కెప్టెన్ మిల్లర్(తెలుగు)-10.30 హనుమాన్(తెలుగు)- 1.20, 4.25,7.30, 10.30
స్క్రీన్-2	గుంటూరుకారం - 1.30, 7.30
స్క్రీన్-3	హనుమాన్ (తెలుగు) -10.25, కెప్టెన్ మిల్లర్(తెలుగు) - 1.30, 7.40 ఫైటర్ (హిందీ) 3డీ 4.25,7.20, 10.35

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఫైటర్ (హిందీ) -3డీ- 8.40, 12.15, 3.50, 7.25, 11.00
స్క్రీన్-2	హనుమాన్(హిందీ)-12.00,3.20, 6.40,10.00
స్క్రీన్-3	గుంటూరుకారం-3.40, 10.10 నా సామిరంగ(తెలుగు)-7.00
స్క్రీన్-4	అయలాన్(తెలుగు)-12.50,7.20 కెప్టెన్ మిల్లర్(తెలుగు)-4.10,10.40
దేవి	హనుమాన్(తెలుగు)
నటరాజ్	ఫైటర్(హిందీ)
లలితామహల్	గుంటూరు కారం(తెలుగు)
విజయ్	కెప్టెన్ మిల్లర్ (తెలుగు)

ముదిరాజ్‌లను బీసీ-ఏలోకి మార్చాలి



సుభాష్‌నగర్: ముదిరాజ్‌లను బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి మార్చి విద్య, ఉద్యోగ నోటిఫికేషన్లలో న్యాయం చేయాలని తెలంగాణ ముదిరాజ్ మహా సంఘం రాష్ట్ర కన్వీనర్ గుండ్లపల్లి శ్రీనివాస్ డిమాండ్‌చేశారు. ఈమేరకు కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ చిత్రామిశ్రాను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ముదిరాజ్ భవన్ కోసం రెండెకరాల స్థలం, రూ.2కోట్ల నిధులు కేటాయించాలన్నారు. అన్ని జిల్లాల్లో ముదిరాజ్‌లకు మత్స్యకార సభ్యత్వాలు, సొసైటీలు ఏర్పాటు చేస్తున్నారని, కానీ నిజామాబాద్‌లో జీవోనెంబర్ 98, 6 అమలు చేయడం లేదన్నారు. రెండు జీవోలు అమలు చేసి ముదిరాజ్‌లకు సభ్యత్వాలు, సొసైటీలు ఏర్పాటుచేయాలని తెలిపారు. సంఘ ప్రతినిధులు జగన్, బొక్క శ్రీనివాస్, రంజిత్, కరాటే రమేష్, గంగాకిషన్, గంగాధర్, గోవర్ధన్, సత్యనారాయణ, మొగిలి, జనార్ధన్, ఒడ్డెన్న తదితరులు పాల్గొన్నారు.